# ఆగస్టు 15, 2008

- వేమూరి వేంకట రామనాథం.

గీ. మిన్ను నిండెను చుక్కల వన్నెలెన్నొ;
బోసి నవ్వుల గాంధి సొంపుల మొగమ్ము
గుండెపైన గులాబి దాగొన్న నెహ్రు
ఉక్కు దృక్కు సర్దార్ పటేల్ ఓరచూపు
శాంతి లేక నల్దెసలను గంతు బోసు
మధుర గాత్రి సరోజని మృదుల నేత్రి
అఖిల భారత దీక్షితుడౌ అజాదు
సింగమని పేరు గాంచిన టంగుటూరి. 1

గీ. పూజ్య గోఖలే, టాగోరు, పుణ్యజీవి
భగతసింగ్ వంటి మఱవంగ దగని వారు
నింగి గననగు శృంగార శృంగములుగ
పసిమి కసరని నందన ప్రసవములుగ. 2

గీ. మనకు స్వాతంత్ర్య మమవసదినము కలిగె
నేటి వార్షికోత్సవమొ పూర్ణిమ కళలను;
కాలగతిలోని వైచిత్రి గద యిదంత,
భారతాంబకు నిత్య శుభమ్ము లగుత! 3

2. శృంగము = కొమ్ము.
కసరని = చలించని.


1


2


3


4


5


6


7


8


9

పై ఫొటోలలోని స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు మీకు గుర్తుండే ఉంటాయి. క్రింది సమాధానములతో మీ సమాధానములను సరిచూసుకోండి.

1. మహాత్మ మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధి.
2. భగత్‌సింగ్.
3. చాచాజీ జవహర్‌లాల్ నెహ్రూ.
4. భారతకోకిల సరోజినీ నాయుడు.
5. రవీంద్రనాథ్ టాగూర్.
6. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు.
7. నేతాజీ సుభాష్ చంద్రబోస్.
8. గోపాలకృష్ణ గోఖలే.
9. సర్దార్ వల్లభాయ్ పటేల్.